Total no. of Printed Pages : 32

ముద్రించిన మొత్తం పేజీలు : 32

Hall Ticket No. / హాల్ టికెట్ నెంబరు

12121611811226

BOOKLET C

బుక్‌లెట్

Signature of Invigilator / పర్యవేక్షకుని సంతకం

TET-311-EM/TM

Time : 2 Hours, 30 Minutes

సమయం : 2 గం॥ 30 ని॥ లు

Max. Marks : 150

గరిష్ఠ మార్కులు : 150

Instructions to the candidates :

అభ్యర్థులకు సూచనలు :

1. Write your Hall Ticket number in the box provided at the left side of the booklet immediately after receiving the Test Booklet.
   పరీక్షా బుక్‌లెట్‌ను తీసుకొన్న వెంటనే బుక్‌లెట్ ఎడమవైపు భాగంలో ఉన్న బాక్సులో మీ హాల్ టికెట్ నెంబరు రాయాలి.
2. Check whether the Test Booklet contains as many pages as are printed on the top of this page.
   ఈ పేజీ పై భాగంలో ముద్రించిన విధంగా పరీక్షా బుక్‌లెట్‌లో అన్ని పేజీలు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలి.
3. Check whether all pages are printed properly. Do not remove any pages from the Test Booklet.
   పరీక్షా బుక్‌లెట్‌లోని అన్ని పేజీల్లో ముద్రణ సరిగా ఉందో లేదో సరిచూసుకోవాలి. పరీక్షా బుక్‌లెట్ లోని ఏ ఒక్క పేజీని తీసివేయకూడదు.
4. Indicate your answers in the given OMR answer sheet only. Read the instructions given on both sides of the OMR answer sheet and follow them accordingly. Do not write the answers in the Test Booklet.
   మీ సమాధానాలు ఇచ్చిన OMR సమాధాన పత్రంలోనే గుర్తించాలి. OMR సమాధాన పత్రానికి ఇరువైపుల ఇచ్చిన సూచనలను చదివి తదనుగుణంగా పాటించాలి. పరీక్షా బుక్‌లెట్‌లో సమాధానాలు రాయకూడదు.
5. This Test Booklet consists of 150 multiple choice questions. Answer all questions. Each question carries one (1) mark only.
   ఈ పరీక్షా బుక్‌లెట్‌లో 150 బహుళైచ్ఛిక ప్రశ్నలున్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు (1) మాత్రమే ఉంటుంది.
6. Do not do any rough work in the Test Booklet. Use only the white paper provided at the end of the question booklet for rough work.
   పరీక్షా బుక్‌లెట్‌లో ఎలాంటి చిత్తు పని చేయకూడదు. పరీక్షా బుక్‌లెట్ చివరలో ఇచ్చిన తెల్ల కాగితాన్ని మాత్రమే చిత్తు పనికై వినియోగించాలి.
7. After completion of the examination, hand over the OMR answer sheet to the Hall Superintendent without fail.
   పరీక్ష పూర్తి అయిన వెంటనే OMR సమాధాన పత్రాన్ని హాలు సూపరింటెండెంట్‌కు తప్పని సరిగా అందజేయాలి.
8. Candidate will not be permitted to leave the examination hall till the completion of the stipulated examination time.
   నిర్దేశించిన పరీక్షా సమయం పూర్తి కాకుండా పరీక్షా గదిని విడిచి వెళ్ళేందుకు అభ్యర్థిని అనుమతించరు.

PART-I
CHILD DEVELOPMENT AND PEDAGOGY

1. Piaget's 'make-believe play' is associated with the .... stage.
   (1) formal operational
   (2) sensorimotor
   (3) preoperational
   (4) concrete operational

   పియాజే 'మేక్-బిలీవ్ ప్లే' ఈ దశకు సంబంధించింది
   (1) అమూర్త ప్రచాలక
   (2) ఇంద్రియ--చాలక
   (3) పూర్వ ప్రచాలక
   (4) మూర్త ప్రచాలక

2. The personality of an individual is mainly influenced by the nature of his ....
   (1) habits (2) needs
   (3) attitudes (4) interests

   వ్యక్తి మూర్తిమత్వం అతని ఈ స్వభావం వలన ముఖ్యంగా ప్రభావితమవుతుంది ....
   (1) అలవాట్లు (2) అవసరాలు
   (3) వైఖరులు (4) అభిరుచులు

3. Identify the misconception about Intelligence.
   (1) Intelligence is knowledge.
   (2) Intelligence is adapting to new situations.
   (3) Intelligence is dealing with abstraction.
   (4) Intelligence is acting purposefully.

   ప్రజ్ఞను గురించిన అపోహను గుర్తించండి ....
   (1) ప్రజ్ఞ అనునది జ్ఞానం
   (2) ప్రజ్ఞ అనునది కొత్త పరిస్థితులకు అనుకూలనమవడం
   (3) ప్రజ్ఞ అనునది అమూర్తీకరణంగా వ్యవహరించడం
   (4) ప్రజ్ఞ అనునది ఉద్దేశపూర్వకంగా ప్రవర్తించడం

4. The dependent variable in the traditional teaching-learning process is the ....
   (1) student
   (2) teacher
   (3) teaching
   (4) classroom environment

   సాంప్రదాయక బోధన-అభ్యసన ప్రక్రియలో పరతంత్ర చరం ....
   (1) విద్యార్థి
   (2) ఉపాధ్యాయుడు
   (3) బోధన
   (4) తరగతి గది వాతావరణం

5. An individual making a special effort to enhance his feelings of self-worth and esteem by associating with a celebrity indicates this defense mechanism.
   (1) Reaction formation
   (2) Identification
   (3) Displacement
   (4) Compensation

   ఒక ప్రముఖ వ్యక్తితో సంసర్గం చేసుకోవడం ద్వారా ఒక వ్యక్తి తన ఆత్మయోగ్యత, ఆత్మగౌరవ భావనలను పెంపొందించుకొనుటకు చేసే ప్రత్యేక కృషి ఈ రక్షక తంత్రమునకు ఉదాహరణ
   (1) ప్రతిచర్యను రూపొందించడం
   (2) తాదాత్మీకరణం
   (3) విస్థాపనం
   (4) పరిహారం

6. The 'general excitement' of an infant getting differentiated into responses of 'distress' and 'delight' can be explained by this developmental principle.
(1) Development is directional.
(2) Development is continuous.
(3) Development proceeds from general to specific.
(4) Development is unified.

నవజాత శిశువు యొక్క 'సాధారణ ఉత్తేజం', 'ఆర్తి', 'ఆహ్లాదం' ప్రతిస్పందనలుగా విడివడడం ఈ వికాస సూత్రం ద్వారా వివరించవచ్చు
(1) వికాసం కచ్చితమైన దిశగా సాగుతుంది
(2) వికాసం అవిచ్ఛిన్నంగా సాగుతుంది
(3) వికాసం సాధారణ దిశ నుంచి నిర్దిష్ట దిశగా సాగుతుంది
(4) వికాసం ఏకీకృతమైనది

7. Identify the correct explanation for learning from the following.
(1) Learning results from vicarious as well as direct experiences.
(2) The changes resulting from maturity in an individual is considered as permanent learning.
(3) Learning resulting in association with experience is always positive in nature.
(4) The changes noticed in the behavior of an individual due to drugs is considered as learning.

కింది వానిలో అభ్యసనానికి సంబంధించి సరైన వివరణను గుర్తించండి
(1) అభ్యసనం ప్రత్యక్ష మరియు పరోక్ష అనుభవాల ఫలితం
(2) పరిపక్వత ఫలితంగా ఒక వ్యక్తిలో వచ్చే మార్పులను శాశ్వత అభ్యసనంగా పరిగణించడం
(3) సంసర్గం, అనుభవాల ఫలితంగా కలిగే అభ్యసనం ఎప్పుడూ ధనాత్మక స్వభావం కలిగి ఉంటుంది
(4) మాదక ద్రవ్యాల వలన ఒక వ్యక్తి ప్రవర్తనలో గమనించబడే మార్పులను అభ్యసనంగా పరిగణించవచ్చు

8. The principle that is not associated with classical conditioning is ....
(1) spontaneous recovery
(2) shaping
(3) extinction
(4) stimulus generalization

సాంప్రదాయిక నిబంధనానికి సంబంధించని సూత్రం
(1) అయత్న సిద్ధ స్వాస్థ్యం
(2) ఆకృతీకరించుట
(3) విలుప్తీకరణం
(4) ఉద్దీపన సామాన్యీకరణం

9. Maslow borrowed the term 'self-actualization' to be included in his hierarchy of needs from ....
(1) Kurt Goldstein
(2) Max Wertheimer
(3) Sigmund Freud
(4) Ruth Benedict

మాస్లో తన అవసరాల అనుక్రమణికలో చేర్చుటకు 'ఆత్మ ప్రస్తావన' పదాన్ని వీరినుండి గ్రహించారు
(1) కర్ట్ గోల్డ్‌స్టైన్
(2) మాక్స్ వర్తిమర్
(3) సిగ్మండ్ ఫ్రాయిడ్
(4) రూత్ బెనెడిక్ట్

10. This learning theory made learning an intelligent task requiring mental abilities.
(1) Instrumental conditioning
(2) Operant conditioning
(3) Trial and error learning
(4) Insightful learning

ఈ అభ్యసన సిద్ధాంతం అభ్యసనాన్ని మానసిక సామర్థ్యాలు అవసరమైనటువంటి ప్రజ్ఞాత్మక కృత్యంగా చెప్పింది
(1) పరికరాత్మక నిబంధనం
(2) కార్యసాధక నిబంధనం
(3) యత్న-దోష అభ్యసనం
(4) అంతర్దృష్టి అభ్యసనం

11. Proactive inhibition is related to this type of transfer of learning.
(1) Positive transfer
(2) Partial transfer
(3) Negative transfer
(4) Zero transfer

పురోగమన అవరోధం ఈ రకమైన అభ్యసన బదలాయింపునకు సంబంధించినది
(1) అనుకూల బదలాయింపు
(2) పాక్షిక బదలాయింపు
(3) ప్రతికూల బదలాయింపు
(4) శూన్య బదలాయింపు

12. According to Vygotsky, preschool children use this speech to guide their own thinking and behavior
(1) Egocentric speech
(2) Inner speech
(3) Private speech
(4) Social speech

వైగాట్స్కీ ప్రకారం పూర్వపాఠశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఈ భాషను ఉపయోగిస్తారు
(1) అహంకేంద్రిత భాష
(2) అంతర్గత భాష
(3) వ్యక్తిగత భాష
(4) సామాజిక భాష

13. One of the following types of tests is found to be difficult by many students.
(1) Fill in the blanks
(2) Multiple choice
(3) Jumbled letters
(4) Match the following

కింది వానిలో ఎక్కువ మంది విద్యార్థులు కఠినమైనదిగా భావించే పరీక్ష
(1) ఖాళీలను పూరించుట
(2) బహులైచ్ఛిక పరీక్ష
(3) జంబుల్డ్ అక్షరాలు
(4) జత పరచుట

14. 'Trainable' mental retardation is found among the following retardation.
(1) Severe
(2) Mild
(3) Profound
(4) Moderate

కింది వానిలో 'శిక్షణ పొంద గల' బుద్ధిమాంద్యత
(1) తీవ్ర
(2) స్వల్ప
(3) అత్యధిక
(4) మిత

15. According to NCF-2005, the main goal of Mathematics education is to ....
(1) develop a capability among students relating to number operations
(2) prepare children for higher secondary education
(3) develop children's abilities to think logically
(4) prepare children to learn formulae and mechanical procedures

జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం-2005 ప్రకారం, గణిత విద్య ముఖ్య లక్ష్యం ....
(1) లెక్కలు చేయుటకు సంబంధించిన సామర్థ్యాన్ని విద్యార్థులలో పెంపొందించడం
(2) పిల్లలను హైయర్ సెకండరీ విద్యకు తయారు చేయడం
(3) పిల్లల తార్కిక ఆలోచన సామర్థ్యాలను పెంపొందించడం
(4) పిల్లలను సూత్రాలు, యాంత్రిక పద్ధతులను అభ్యసించుటకు తయారు చేయడం

16. Teacher using appropriate stimuli and schedule of reinforcement is part of this teaching phase.
(1) Pre-active phase
(2) Planning phase
(3) Diagnostic phase
(4) Interactive phase

ఉపాధ్యాయుడు సరైన ఉద్దీపనలను, పునర్బలన షెడ్యూలును ఉపయోగించడం ఈ బోధన దశలోని భాగం
(1) బోధనాపూర్వక దశ
(2) ప్రణాళిక దశ
(3) నిర్ధారణాత్మక దశ
(4) పరస్పర చర్యాత్మక దశ

17. Cooperative learning emphasizes the teaching-learning process as ....
(1) learner-centered
(2) subject-centered
(3) teacher-centered
(4) method-centered

సహకార అభ్యసనం ఈ బోధనాభ్యసన ప్రక్రియను ఉద్ఘాటిస్తుంది ....
(1) అభ్యాసక కేంద్రీకృత
(2) విషయ కేంద్రీకృత
(3) ఉపాధ్యాయ కేంద్రీకృత
(4) పద్ధతి కేంద్రీకృత

18. This level of teaching provides the learner the opportunities for the utilization and enhancement of his cognitive abilities to the maximum.
(1) Impulsive level
(2) Reflective level
(3) Understanding level
(4) Memory level

ఈ బోధనాస్థాయి అభ్యాసకుని సంజ్ఞానాత్మక సామర్థ్యాలను గరిష్ఠంగా పెంపొందించి, వాటిని ఉపయోగించుటకు అవకాశాన్ని కల్పిస్తుంది
(1) ప్రచోదన స్థాయి
(2) పర్యాలోచన స్థాయి
(3) అవగాహన స్థాయి
(4) స్మృతి స్థాయి

19. Identify the statement that is not correct about instructional objectives.

(1) They are desired learning outcomes.
(2) They are long-range ultimate goals of teaching the subject.
(3) They are quite measurable.
(4) They are more specific and definite.

బోధనాలక్ష్యాలకు సంబంధించి సరయిన స్టేట్‌మెంట్ కానిది.

(1) అవి ఆశించిన అభ్యసన ఫలితాలు
(2) అవి విషయాన్ని బోధించుటకు దీర్ఘకాలిక అంతిమ లక్ష్యాలు
(3) అవి మాపనం చేయదగినవి
(4) అవి నిర్దిష్టమైనవి, కచ్చితమైనవి

20. This learning theory gave an impetus to the work of practice, drill and repetition in the process of teaching and learning.

(1) Insightful learning
(2) Observation learning
(3) Operant conditioning
(4) Trial and error learning

ఈ అభ్యసన సిద్ధాంతం బోధనాభ్యసన ప్రక్రియలో అభ్యాసం, డ్రిల్లు, పునరావృత్తాలకు ప్రోత్సాహాన్నిచ్చింది

(1) అంతర్‌దృష్టి అభ్యసనం
(2) పరిశీలన అభ్యసనం
(3) కార్యసాధక నిబంధనం
(4) యత్న-దోష అభ్యసనం

21. Effective learning based on the abilities of the learner is possible in ....

(1) group discussion strategy
(2) demonstration based learning
(3) project based learning
(4) illustration strategy

అభ్యాసకుడి సామర్థ్యాల ఆధారంగా ప్రభావవంతమైన అభ్యాసం దీని ద్వారా సాధ్యమవుతుంది

(1) సామూహిక చర్చ వ్యూహం
(2) ప్రదర్శనాధారిత అభ్యసనం
(3) ప్రకల్పన ఆధారిత అభ్యసనం
(4) ఉదాహరణాత్మక వ్యూహం

22. One of the following processes helps a teacher to know more comprehensively about his student.

(1) Measurement
(2) Evaluation
(3) Assessment
(4) Examination

కింది వానిలో ఉపాధ్యాయునికి అతని విద్యార్థి గురించి ఎక్కువ సమగ్రంగా తెలుసుకొనుటకు దోహదపడే ప్రక్రియ.

(1) మాపనం
(2) మూల్యాంకనం
(3) మదింపు
(4) పరీక్ష

23. If it is said that, 'Education aims to bring desired changes in the attitudes of the students', in which type of behavior are we aiming to bring desired changes?

(1) cognitive
(2) psychomotor
(3) affective
(4) conative

'విద్యార్థుల వైఖరులలో ఆశించిన మార్పులను తేవడం విద్యా లక్ష్యం' అని అంటే, మనం ఏ రకమైన ప్రవర్తనలో ఆశించిన మార్పును తెచ్చే లక్ష్యం కలిగి ఉన్నట్లు

(1) సంజ్ఞానాత్మక
(2) మానసిక-చలనాత్మక
(3) భావావేశ
(4) క్రియాత్మక

24. The first act to be made by a counselor to provide good guidance to a counselee is ....

(1) analyzing the problem from the information gathered and gestures of the counselee
(2) finding information by asking probing, tricky questions
(3) selecting the appropriate tools to use
(4) establishing a good rapport with the counselee

కౌన్సిలీకి మంచి మార్గదర్శకత్వం అందించుటకు కౌన్సిలర్ చేపట్టవలసిన మొదటి చర్య

(1) సేకరించిన సమాచారం, కౌన్సిలీ భావసూచనల ద్వారా సమస్యను విశ్లేషించడం
(2) ఉపాయాత్మక ప్రశ్నల ద్వారా సమాచారాన్ని రాబట్టడం
(3) ఉపయోగించుటకు సరయిన సాధనాలను ఎన్నుకోవడం
(4) కౌన్సిలీతో మంచి సామరస్యతను ఏర్పరచుకోవడం

25. One of the following acts as a primary barrier on the part of the teacher in dealing with a primary class.

(1) Lack of experience
(2) Lack of depth in subject knowledge
(3) Poor English speaking ability
(4) Low self-confidence

కింది వానిలో ప్రాథమిక తరగతిలో వ్యవహరించుటకు ఉపాధ్యాయునికి ప్రాథమిక అవరోధం

(1) అనుభవ లోపం
(2) విషయంలో ఎక్కువ పరిజ్ఞానం లేకపోవడం
(3) ఆంగ్ల భాషలో మాట్లాడే సామర్థ్యం తక్కువగా ఉండటం
(4) తక్కువ ఆత్మవిశ్వాసం

26. 'Gender stereotypes' are the result of this learning.

(1) Observation learning
(2) Operant conditioning
(3) Insightful learning
(4) Classical conditioning

'జెండర్ స్టీరియోటైప్స్' ఈ అభ్యసన ఫలితం

(1) పరిశీలనాభ్యసనం
(2) కార్యసాధక నిబంధనం
(3) అంతర్దృష్టి అభ్యసనం
(4) సాంప్రదాయిక నిబంధనం

27. The least mature sense of a newborn baby is ....

(1) taste

(2) touch

(3) smell

(4) vision

నవజాత శిశువులో అతి తక్కువ పరిపక్వత చెందిన సంవేదన ....

(1) రుచి

(2) స్పర్శ

(3) వాసన

(4) దృష్టి

28. To predict the achievement of an individual in a particular job, we need to know more about the individual's ....

(1) abilities

(2) interests

(3) aptitude

(4) intelligence

ఒక ప్రత్యేక వృత్తిలో వ్యక్తి సాధనను గురించి ప్రాగుక్తీకరించుటకు ఆ వ్యక్తి లోని వీటిని మనం ఎక్కువగా తెలుసుకోవాలి ....

(1) సామర్థ్యాలు

(2) అభిరుచులు

(3) సహజ సామర్థ్యం

(4) ప్రజ్ఞ

29. When a teacher uses a particular method and finds that all students have not benefited or learnt equally, it may be attributed to the ....

(1) abilities of the students

(2) individual differences among the students

(3) aptitude of the students

(4) interests of the students

ఉపాధ్యాయుడు ఒక ప్రత్యేక పద్ధతిని ఉపయోగించుట ద్వారా విద్యార్థులందరు సమానంగా లాభపడకున్న లేక అభ్యసించకున్న దానికి కారణం

(1) విద్యార్థుల సామర్థ్యాలు

(2) విద్యార్థులలోని వైయక్తిక భేదాలు

(3) విద్యార్థుల సహజ సామర్థ్యం

(4) విద్యార్థుల అభిరుచులు

30. A child is said to have turned into an adolescent when he achieves this maturity.

(1) Sexual

(2) Physical

(3) Mental

(4) Social

శిశువు దీనిలో పరిపక్వతను పొందినపుడు కౌమారుడుగా మారినట్లు చెప్పవచ్చు

(1) లైంగిక

(2) భౌతిక

(3) మానసిక

(4) సాంఘిక